నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 31 మే 2024 పేజీలు 8

## పురందేశ్వరిని కలిసిన స్థానిక నాయకులు

నందిగామ, మే 30, మేజర్ న్యూస్:బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు హైదరాబాదు నుండి విజయవాడ వెళుతూ నందిగామ పాత బస్టాండ్ కోటయ్య హెూటల్ వద్ద బ్రేక్ ఫాస్ట్ ఆగిన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక రాజకీయాల విషయాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ తొ ర్లికొండ సీతారామయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, పబ్బతి సీతారామ గుప్తా. మారం రమేషు. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



### ప్రశాంత వాతావరణంలో
## ఎన్నికల కౌంటింగ్ నిర్వహణే లక్ష్యం
### కౌంటింగ్ బందోబస్త్ ఏర్పాట్లపై సమీక్షా కమిషనర్ సమావేశం

విజయవాడ, మే 30, మేజర్ న్యూస్:ఎన్.టి.ఆర్.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు విజయవాడ పార్లమెంట్



నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలయిన ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలోని నిమ్రా మరియు నోవా కళాశాలల యందు ది.04.06.2024 తేదిన జరుగు ఎన్నికల కౌంటింగ్ ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేదుకు ఏర్పాటు చేయు చేయు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై బుధవారం పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఐ.పి.ఎస్. వారి కార్యాలయం నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ. కౌంటింగ్ కేంద్రాలు మరియు పరిసర ప్రాంతాలలో ఏర్పాటు తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

మచిలీపట్నం,మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఉదయం ఓట్ల లెక్కింపు కేంద్రమైన కృష్ణ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. తొలుత జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీమ్ అస్మి, సంయుక్త కలెక్టర్ గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మలతో కలిసి



విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ భవనంలోని మచిలీపట్నం, గుడివాడ, పెడన, పామర్రు, అవనిగడ్డ, గన్నవరం, పెనమలూరు శాసనసభ నియోజకవర్గాలు, మచిలీపట్నం పార్లమెంటు అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాళ్ళు, స్ట్రాంగ్ రూములు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు గదులు, అక్కడ ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటుచేసిన టేబుళ్ళు, కుర్చీలు, ఆర్వోలు పరిశీలకుల టేబుళ్ళు, కౌంటింగ్ ఏజెంట్ల పరిశీలన కోసం ఇనుప కడ్డీలతో మెష్ ఏర్పాట్లు కుర్చీలు, ఈటీపీబీఎస్, ఎన్కోర్ కౌంటర్లు, కంపైలేషన్ విభాగాలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల లాగ్ బుక్కులను తనిఖీ చేసి సీఈవో సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు ఎలా జరుగుతుందో జిల్లా ఎన్నికల అధికారి సీఈఓ కు వివరించారు. కేంద్రంలో నిరంతర విద్యుత్ అంతర్జాలం సరఫరా సజావుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఈవో సూచించారు. అనంతరం సీఈవో అకాడమిక్ భవనం ఎదురుగా నూతన భవనాల్లో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ను పక్కనే స్ట్రాంగ్ రూముల పరిశీలన కోసం సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సీఈఓ వెంట డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం, గుడివాడ, పెడన, పామర్రు, అవనిగడ్డ, పెనమలూరు రిటర్నింగ్ అధికారులు ఎం వాణి, పి పద్మావతి, పి వెంకటరమణ, శ్రీదేవి, జి బాలసుబ్రమణ్యం, డి రాజు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి షాహిద్ బాబు, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి తదితర అధికారులు పాల్గొన్నారు.






## కౌంటింగ్ కేంద్రం చుట్టుపక్కల రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్

ఫోటోరైటప్: 30ఎంటిఎం6,7,8

**అనధికారికంగా రెడ్ జోన్ పరిధిలో డ్రోన్ లు ఎగురవేయటం నిషేధం**

**నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు – జిల్లా ఎస్పీ**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : అనధికారికంగా రెడ్ జోన్ పరిధిలో డ్రోన్ లు ఎగురవేయటం నిషేధం నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మచిలీపట్నం కృష్ణ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగనున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయం చుట్టూ 2 కిలోమీటర్ల పరిధి ని రెడ్ జోన్ గా పరిగణించ డంతో ఆ ప్రదేశాలలో అనధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా బయట వ్యక్తులు, వివిధ రాజకీయ





పార్టీలకు చెందిన వారు అసంఖ్యాకంగా గుమి గూడటం, అటు ఇటూ




సంచరించడం నేరంగా పరిగణించడం జరిగింది. అంతేకాకుండా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రెడ్ జోన్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు ఎగరవేయటం నిషేధమని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 4న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాలో ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకున్నాము. అందులో భాగంగానే ఓట్లు లెక్కింపు జరిగే కృష్ణ విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్ గా పరిగణిస్తూ జిల్లా కలెక్టర్ గారు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. పోలీసువారి ఆదేశాలను మీరి డ్రోన్లను ఎగరవేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సంతృప్తికరంగా కౌంటింగ్ ఏర్పాట్లు
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లాలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపుకు చేసిన ఏర్పాట్లన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం ఆయన ఓట్ల లెక్కింపు కేంద్రం కృష్ణా యూనివర్సిటీలోని మీడియా సెంటర్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ లతో




కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగబోవు కౌంటింగ్ కు సంబంధించి సదుపాయాలు, ఇంటర్నెట్ సౌకర్యం, బారికేడింగ్, సెక్యూరిటీ, సీసీటీవీల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపు కోసం నియోజకవర్గాల వారీగా 14 టేబుల్ లను సక్రమంగా తరువాయి 2లో..

## జిల్లా పరిషత్ హైస్కూల్లో వంటల పోటీలు

నందిగామ , మే 30, మేజర్ న్యూస్ :ఎం ఆర్ సి నందు సి సి హెచ్ లకు బుధ నుండి శిక్షణ మరియు మధ్యాహ్నం వంటల పోటీలు ఎంఈఓ ఎం పద్మ ఆధ్వర్యంలో మొత్తం ఈ పోటీలలో 29 పాఠశాలలు పాల్గొన్నాయి. ఎం పి యు



పి స్కూల్ చందాపురం నకు ప్రథమ బహుమతి సాధించింది.ఎం ఈ ఓ చేతుల మీదుగా ఎండిఎం కుక్ బి పద్మకు బహుమతి ప్రధానం చేసినట్లు హెచ్ఎం వి శ్రీనివాసరావు తెలియచేశారు.

## ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ప్రజలు సంయమనం పాటించాలి

**వీరవల్లి ఎస్ ఐ చిరంజీవి విజ్ఞప్తి**

హనుమాన్ జంక్షన్, మే 30, మేజర్ న్యూస్ : జూన్ నెల 4 వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని అలాగే కుల, మత, వర్గ, ప్రాంతల పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మేడిబోయిన చిరంజీవి హెచ్చరించారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా వుండాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అన్ని గ్రామాల్లో సి ఆర్ పి సి 144 సెక్షన్ అమలులో ఉన్నందున కౌంటింగ్ ప్రక్రియ జరిగే రోజు, కౌంటింగ్ జరిగిన తరువాత కూడా ప్రజలంతా సహకరించి సమన్వయం పాటించి శాంతి యుతంగా ఉండాలని ఎస్ ఐ చిరంజీవి విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఒక్కసారి కేసు నమోదు అయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెలగాలని పేర్కొన్నారు. సమాచార మాధ్యమంగా ఉండాల్సిన సోషల్ మీడియాని విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉపయోగించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్ ఐ చిరంజీవి అన్నారు.



## నేడు బాపులపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ ప్రసాద్ పదవీవిరమణ

హనుమాన్ జంక్షన్, మే 30, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం బాపులపాడు గ్రామం రైల్వే స్టేషన్ ఏరియాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి మురళీ ప్రసాద్ శుక్రవారం (మే 31 వ తేదీ) ఆయన పదవీ విరమణ అవుతున్నట్లు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ధరావతు హరికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1998 వ సంవత్సరంలో ఆగస్టు 24 తారీకు కలిదిండి మండలం పోతుమర్రు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సెకండరీ గ్రేడ్ టీచరుగా ఉద్యోగంలో ప్రవేశించారు. 19 సంవత్సరాలుగా కలిదిండి మండలంలో సేవలు అందించిన ఆయన 2017 సంవత్సరంలో ఆగస్టు 1వ తేదీన బదిలీపై బాపులపాడు మండలానికి వచ్చారు. 2000 సంవత్సరంలో కలిదిండి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా మరియు 2019 సంవత్సరంలో బాపులపాడు మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు పొందారు. ఈ సంవత్సరం 2024 సాధారణ ఎన్నికలలో (ఏ.ఎల్.ఎం.టి) అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనీగా పనిచేయుచున్నారు. అనేక వందల మందిని చక్కటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు మురళీ ప్రసాద్ కి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం వారు బాగా చదువుకొని స్థిరపడ్డారు. ఆయన దగ్గర తర్ఫీదు పొందిన అనేకమంది ఇతర దేశాలలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ రిట్రైర్మెంట్ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో గడపాలని మండల విద్యాశాఖ అధికారులు ఎం. రామ్ బాల సింగ్, బి. సురేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు అచ్చల రామకృష్ణ, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఈ సందర్భంగా కోరారు.



## (మొదటిపేజీ తరువాయి) ఎన్నికల కౌంటింగ్ నిర్వహణే లక్ష్యం

చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలు మొదలగు వివరాలపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, కౌంటింగ్ కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించాలి, ఎటువంటి వస్తువులను లోనికి వెళ్ళకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసే విధంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై, అక్కడ నుండి ఏ విధంగా వారికి నియమించిన స్థానాలకు ఎలా చేరుకోవాలి, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా



భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్థవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని ముఖ్య ప్రదేశాలలో పికెట్లను ఏర్పాటు చేయడం, వాటిని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఫలితాలు వచ్చిన అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించి తగు సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ పి. హెచ్.డి.రామకృష్ణ ఐ.పి.ఎస్. , డి.సి.పి.లు శ్రీ కె.శ్రీనివాసరావు ఐ.పి.ఎస్., అధిరాజ్ సింగ్ రాణా ఐ.పి.ఎస్. టి.హరికృష్ణ కె.చక్రవర్తి , ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతృప్తికరంగా కౌంటింగ్ ఏర్పాట్లు

ఏర్పాటు చేశారన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలు భద్రతా సిబ్బంది పర్యవేక్షణతో పాటు సీసీటీవీల పనితీరు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ హాల్లో ఎవరైనా అవాంతరాలు లేదా గొడవలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపటం జరుగుతుందని హెచ్చరించారు. లెక్కింపు సమయంలో అభ్యర్థి లేదా వారి ఏజెంట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిని కౌంటింగ్ హాల్ నుండి బయటకు పంపడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వెలుపల సైతం 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం ఎవరూ ఊరేగింపులు, ర్యాలీలు చేపట్టడానికి అనుమతులు లేవని, ఈ అంశాలపై జిల్లా ఎస్పీ ఇప్పటికే పలు సమావేశాల ద్వారా పోటీ చేసిన అభ్యర్థులకు అవగాహన కలిగించినట్లు గుర్తు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : క్యాన్సర్ మహమ్మారి నిర్మూలనే లక్ష్యం గా వివిధ రకాల సాధారణ క్యాన్సర్ల నివారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హోమిబాబా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, విశాఖపట్నం అపెక్స్ సెంటర్గా మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సాంకేతిక భాగస్వామిక సహకారంతో 30 ఏళ్ల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల రొమ్ము, నోటి మరియు గర్భాశయ క్యాన్సర్ అనే మూడు సాధారణ రకాల క్యాన్సర్లను పరీక్షించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యంగా పెట్టుకుంది. కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డి కె బాలాజీ పర్యవేక్షణలో మూడు రోజుల క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ది. 28-05-2024న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి గీతాబాయి, డాక్టర్ ఎన్ వి సుందరాచారి వైద్య విద్య అదనపు డైరెక్టర్/ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల మచిలీపట్నం, డాక్టర్ జి రమేష్ సూపరింటెండెంట్, జిజిహెచ్ మచిలీపట్నం, మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాస్ స్థానిక జిజిహెచ్ నందు ప్రారంభించారు. ఇందులో భాగంగా గృహ స్థాయిలో కమ్యూనిటీ



హెల్త్ ఆఫీసర్లు మరియు ఆక్సిలరీ నర్సు మిడ్వైవ్లు స్క్రీనింగ్లు నిర్వహిస్తారు మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాయిలో మెడికల్ ఆఫీసర్ ద్వారా తిరిగి పరీక్షిస్తారు అసాధారణ ఫలితాలు ఉన్న వ్యక్తులు తదుపరి రోగ నిర్ధారణ మరియు చికిత్స కోసం ప్రతి జిల్లాలో నియమించబడిన వైద్య కళాశాలలకు పంపబడతారని వైద్య కళాశాలలు గైనకాలజీ, జనరల్ సర్జరీ, డెంటల్ సర్జరీ, పాథాలజీ, రేడియాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ మరియు కమ్యూనిటీ మెడిసిన్లలో నిపుణులతో కూడిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లను ఏర్పాటు చేసియున్నందున కమ్యూనిటీ మెడిసిన్లో నిపుణుడు నోడల్గా వ్యవహరిస్తారని వారి సిఫార్సు చేయబడిన వ్యక్తులందరూ క్యాన్సర్ల కోసం పరిశోధించబడతారని తెలియజేయడం జరిగింది. వైద్య కళాశాలలో చికిత్స మరియు అవసరమైతే క్యాన్సర్ కేంద్రాలకు రెఫర్ చేయబడతారని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ అంతటా క్యాన్సర్ను ముందస్తుగా గుర్తించడం మరియు నిర్మూలనకు వైద్య కళాశాలలు మరియు సెకండరీ కేర్ ఆసుపత్రుల నైపుణ్యాన్ని పెంచడం, అదేవిధంగా ఈ క్లిష్టమైన ప్రజారోగ్య ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు అయిన డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, %గాచీవీ%లకు దశలవారీగా సిహెచ్సి/పిహెచ్సి ల యందు ప్రస్తుతం శిక్షణ పొందిన గైనకాలజిస్ట్, డెంటల్ సర్జన్ మరియు స్పెషలిస్ట్ డాక్టర్ల నుండి తిరిగి శిక్షణ పొంది, కృష్ణా జిల్లాలో క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తింపు మరియు నిర్ధారణ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా అసంక్రమిత వ్యాధుల విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాటూరి హిమబిందు మరియు జిల్లా ఎన్సీడి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం,కార్మిక హక్కుల కై ఉద్యమిద్దాం

నందిగామ, మే 30, మేజర్ న్యూస్:సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాఘవాపురం పల్లగిరి ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఐక్యత – పోరాటం నినాదం తో 1970 , మే 30 న ఏర్పడిన సిఐటియు దేశం లో అతిపెద్ద కార్మిక సంఘం గా , కార్మిక హక్కుల పరిరక్షణ కై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు, దేశం లో ఏ మూల కార్మికులకు సమస్య ఉన్న ప్రతి కార్మికుడు గుర్తించే సంఘం గా సిఐటియు కార్మికుల హృదయానికి హత్తుకునేలా పోరాడుతుంది.. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకీ శ్రమ కు తగ్గ ఫలితం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఆటో , హాకర్స్, బిల్డింగ్, ముఠా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న సంఘం సిఐటియు. విద్యుత్ ప్రైవేటీకరణ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు. ఆయిల్ గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్ ను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పోరాడు తుంది. స్కీం వర్కర్స్ సమస్య లపై చాంపియన్ గా సిఐటి యు పనిచేస్తుందని తెలి పారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, జి.గోపి నాయక్ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ హుస్సేన్ , ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు అనిల్ ,ఏసోబు, పుల్లయ్య, నాగేశ్వరరావు,జాన్ మీరా, తదితరులు పాల్గొన్నారు.



## కూలీలకు రెండు పూటలా పని విధానాన్ని రద్దుచేయాలి

గన్నవరం,(ఉంగుటూరు), మే 30, మేజర్ న్యూస్. ఉంగుటూరు – జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు పూటలా పని విధానాన్ని రద్దుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తేలప్రోలు ఆత్కూరు గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని కొన్ని ప్రాంతాలలో రెండు పూటలా చేయిస్తున్నారని ఇది సరి కాదని దీనిని రద్దు చేయాలని అన్నారు. పలుగు, పార సాన పెట్టడానికి తట్ట కొనుగోలు కు, మంచినీళ్ళకు నగదును చెల్లింపులు జరగడం లేదని దానిని వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా వివాహం చేసు కున్న వారికి ప్రత్యేకంగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు.



పెరుగుతున్న నిత్యావసరాల కు అనుగుణంగా రోజు కూలీ కనీసంగా రూ 600/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని కోరారు, పంట కాలువలో గుర్రపు డెక్క, నాచు తొలగించడం, కచ్చాడ్రెయిన్, జంగిల్ క్లియరెన్స్ లాంటి పనులు గతకాలంలో కల్పించే వారిని అదేవిధంగా ఇప్పుడు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.